క్లుప్తంగా

జగన్ నాయకత్వాన్ని బలపర్చాలి



పేరుపాలెం నార్త్ పంచాయతీలో ఓట్లు అభ్యర్థిస్తున్న ప్రసాదరాజు భార్య శారదా వాణి

మొగల్తూరు: రాష్ట్రంలో అన్ని వర్గాలకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపర్చాలని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు భార్య శారదావాణి ఓటర్లను కోరారు. ఆదివారం మొగల్తూరు మండలంలోని పేరుపాలెం నార్త్ పంచాయతీలోని పలు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధితో సంక్షేమాన్ని అందించిన ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కావలి రామసీత నాని, ఎంపీటీసీ సభ్యుడు డీవీవీ సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు అందే భుజంగరావు, కర్రి ఏసుబాబు, కవురు సాయి, వేగి బాబి, కోడెల్లి వెంకట్రావు పాల్గొన్నారు.

వైభవంగా కనకదుర్గమ్మ గ్రామోత్సవం

యలమంచిలి: ఉగాది సందర్భంగా అడవిపాలెం గ్రామంలో నిర్వహించే గ్రామదేవత కనకదుర్గమ్మ అమ్మవారి జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. ఆసాదులు అమ్మవారి వెండి ఘటాలను తలపై ఎత్తుకుని మంగళవాయిద్యాలతో గ్రామమంతా ఊరేగించారు. వెండి ఘటాలు ఎత్తుకుని అమ్మవారి రూపంలో తమ ఇళ్లకు వచ్చిన ఆసాదుల పాదాలను మహిళలు పసుపు నీళ్లతో కడిగి, కొబ్బరికాయలు, అరటిపళ్లు నైవేద్యం సమర్పించి కర్పూరంతో హారతులిచ్చారు. ఉగాది ముందు రోజు ఏప్రిల్ 8న గ్రామానికి పడమర వైపున జాతర ఏప్రిల్ 9న ఉగాది రోజు గ్రామానికి తూర్పు వైపు జాతర నిర్వహించి ఏప్రిల్ 10న ఊయల సేవతో అమ్మవారిని ఆలయ ప్రవేశం చేయడంతో ఉత్సవాలు ముగుస్తాయని మెట్టింనింటి వంశ పారంపర్య ధర్మకర్తలు బొలిశెట్టి రావులియ్య, పితాని శ్రీనివాసరావు తెలిపారు.

నేడు వాలమర్రులో గుడాల గోపి ఎన్నికల ప్రచారం

పాలకొల్లు అర్బన్: మండలంలోని వాలమర్రులో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) సోమవారం ఉదయం 8 గంటల నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నేడు పెనుమంట్రలో శ్రీరంగనాథరాజు ఎన్నికల ప్రచారం

పెనుమంట్ర: పెనుమంట్ర గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం నుంచి వైఎస్సార్ సీపీ ఎన్నికల శంఖారావం ప్రచార పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ అధ్యక్షుడు తేతలి సుధీర్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే ఈ ప్రచార పాదయాత్రలో వైఎస్సార్ సీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

వలంటీర్లపై చంద్రబాబు కక్ష

పెనుమంట్ర: రాష్ట్రంలో ప్రజాదరణ కోల్పోయిన మాజీ సీఎం చంద్రబాబునాయుడు ఓటమి భయంతో రాష్ట్రంలో వలంటీర్లపై పగ సాధిస్తూ, వృద్ధుల పింఛన్‌దారులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి అన్నారు. ఆదివారం ఆమె మార్టేరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికే అందించడాన్ని జీర్ణించుకోలేని తెలుగుదేశం నాయకులు తప్పుడు ఆరోపణలతో ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదులు చేయడమే కాకుండా కోర్టులో కూడా తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. దీనివల్ల సంక్షేమ పథకాల అందుకుంటున్న వృద్ధులు ఈ నెల నుంచి అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉందని, వారి శాపాలతో చంద్రబాబు రాజకీయ జీవితం పతనం కాక తప్పదని ఆమె పేర్కొన్నారు.

వలంటీర్ల సేవలను అడ్డుకోవడం అమానుషం

యలమంచిలి: ఎన్నికల కోడ్ పేరుతో తెలుగుదేశం నాయకులు వలంటీర్స్ సేవలను అడ్డుకోవడం అమానుషమని పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ జేసీఎస్ కన్వీనర్ ఉచ్చుల స్టాలిన్ విమర్శించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగుదేశం తరఫున ఫిర్యాదు చేయడం వల్లే ఎలక్షన్ కమిషన్ వలంటీర్స్ ఫించన్‌లు పంపిణీ చేయకూడదని ఆదేశాలు ఇచ్చిందని పేర్కొన్నారు. వలంటీర్ల విషయంలో తెలుగుదేశం నాయకులు రెండు నాలుకల ధోరణి అవలంభిస్తున్నారని స్టాలిన్ ఆరోపించారు. శ్రీకాళహస్తి ఇన్‌చార్జి బొజ్జల సుధీర్ వలంటీర్లను టెర్రరిస్టులతో పోల్చుతున్నారని మండిపడ్డారు. నాలుకతో మాట్లాడుతూ నొసటితో వెక్కిరిస్తున్నట్లు ఒకవైపు వలంటీర్ల సేవలు కొనసాగిస్తామని చెపుతూనే ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడం ఏంటి? అని ప్రశ్నించారు.

వైభవంగా ఈస్టర్ వేడుకలు



నరసాపురం: లూథరన్ చర్చిలో జరిగిన ఈస్టర్ పండుగలో ప్రార్థనల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



పెనుగొండ: బాపూజీ పురంలో ఈస్టర్ ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

నరసాపురం: క్రీస్తు పునరుత్థాన పండుగ ఈస్టర్ వేడుకలను ఆదివారం పట్టణంలో క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. చర్చిల్లో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. దీంతో చర్చిల వద్ద సందడి నెలకొంది. ఉదయం నుంచి ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. ప్రసిద్ధ లూథరన్ చర్చి వద్ద ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ప్రార్థనలు చేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు లూథరన్ చర్చిలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని క్రైస్తవ సమాధుల వద్ద అలంకరణలు చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఈస్టర్ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మొగల్తూరు ఆర్‌సీఎం చర్చిలో రెవరెండ్ ఫాదర్ పీటర్ మాట్లాడుతూ ఏసు క్రీస్తు మానవాళిని తమ పాపాల నుంచి రక్షించడానికి ఈ లోకానికి వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు. పాలపర్తివారిపేటలోని లూథరన్ చర్చిలో ఫాదర్ ఏసోబ్ రాజు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మైలా బత్తుల శామ్యూల జాన్, పాలపర్తి జయరాజు, ఎం.సుబాష్ పాల్గొన్నారు.

పెనుగొండలో...

పెనుగొండ: ఈస్టర్‌ను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారు జామునే శ్మశానవాటికల వద్దకు చేరుకుని గతించిన వారి సమాధులపై పుష్పాలంకరణ చేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఇలపర్రు, సిద్ధాంతం, పెనుగొండ చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. కొడమంచిలి, వల్లూరు, ఎ.వేమవరం, పెనుమంచిలి తదితర గ్రామాల్లోని క్రీస్తు ప్రార్థనా మందిరాలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.



పాలకొల్లు అర్బన్: ఆగర్తిపాలెంలో ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

త్యాగానికి ప్రతీక జీసస్

త్యాగానికి ప్రతీకగా క్రీస్తు నిలుస్తారని మాజీమంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఆదివారం పెనుగొండ బాపూజీపురంలో జరిగిన ఈస్టర్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు మార్గాన్ని అనుసరించాలని కోరారు. కార్యక్రమంలో ఆచంట నియోజకవర్గ వలంటీరు కన్వీనర్ కర్రి అనురాధా జోగిరెడ్డి, పెన్మెత్స విశ్వనాథరాజు, పాస్టర్లు ప్రసాద్‌రాజు, మణి పాల్గొన్నారు.

ఆగర్తిపాలెంలో

పాలకొల్లు అర్బన్: మండలంలోని అన్ని గ్రామాల్లో గల క్రైస్తవ ఆలయాల్లో విశ్వాసులు ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఏసు క్రీస్తు శిలువ వేశాక మూడో రోజు పునరుత్థానుడై సమాధిలో నుంచి తిరిగి లేచిన సందర్భంగా విశ్వాసులు ఈస్టర్ వేడుకలు జరుపుకుంటారు. ఆగర్తిపాలెంలో క్రైస్తవ సమాధుల వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పాల్గొన్నారు.

నీరుళ్లిపాలెంలో..

పోడూరు: శాంతి, ప్రేమ, సమాధానం క్రీస్తుతో సాధ్యమని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనందప్రకాష్ అన్నారు. ఆయన స్వగ్రామమైన వల్లూరు శివారు నీరుళ్లిపాలెంలో ఆదివారం ఆయన ఈస్టర్ వేడుకలో పాల్గొన్నారు. వేడుకలో భాగంగా వేకువజామున తన తల్లిదండ్రుల సమాధుల వద్ద ఆనందప్రకాష్ ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని లూథరన్‌చర్చిలో నిర్వహించి ఈస్టర్ ఆరాధన, సహపంక్తి భోజనాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో బుడితి ప్రసాద్, ఖండవల్లి శ్యాంబాబు, గొల్ల క్రాంతి, చెల్లెం రాజేష్, రత్నంరాజు తదితరుల పాల్గొన్నారు.



నరసాపురం: పట్టణంలో క్రైస్తవ సమాధులను అలంకరించిన దృశ్యం



పెనుగొండ: సిద్ధాంతంలో సమాధుల వద్ద ప్రార్థనలు చేస్తున్న కుటుంబీకులు

యలమంచిలిలో..

యలమంచిలి: సమాధి నుంచి క్రీస్తు రాక (ఈస్టర్)తో సర్వ మానవాళికి రక్షణ లభించిందని యలమంచిలి మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు పాస్టర్ బత్తుల దేవదానం అన్నారు. ఈస్టర్ సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున పాలకొల్లు నుంచి అడవిపాలెం మీదుగా మేడపాడు వరకు ఐదు కిలోమీటర్ల మేర ఇమ్మానుయేల్ రివైవల్ ప్రేయర్ టీమ్ సభ్యులు క్రీస్తు బోధనలు ఆలపిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సంఘ సభ్యులు పాస్టర్ జి.యోహాన్‌రాజు, పాస్టర్ ఎస్‌వీఎస్ గుప్త, పాస్టర్ తిమోతిరాజు, పాస్టర్ డేవిడ్ యోహాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



పోడూరు: నీరుళ్లిపాలెంలో ఈస్టర్ వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలసి రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనందప్రకాష్



మొగల్తూరు: ఆర్‌సీఎం చర్చిలో ప్రార్థనలు చేస్తున్న రెవరెండ్ ఫాదర్ పీటర్



యలమంచిలి: అడవిపాలెంలో ఈస్టర్ సందేశం అందిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే రామానాయుడు వ్యాఖ్యలు అర్థరహితం

పాలకొల్లు అర్బన్: ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు చింతపర్రు దళితవాడలో తనను వలస అని అనడం అర్థరహితమని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే రామానాయుడు పీహెచ్‌డీ చేశారో? లేక పీయూసీ చదివారో? అర్థం కావడం లేదన్నారు. నారా లోకేష్, బాలకృష్ణ, పవన్‌కల్యాణ్‌లు వలస పక్షులు కారా? అని గుడాల గోపి నిలదీశారు. ఎమ్మెల్యే నిమ్మల ప్రజా వైద్యుడిగా, మంచి వ్యక్తిగా గుర్తింపు పొందిన డాక్టర్ బాబ్జిని వెన్నుపోటు పొడిచి అసెంబ్లీ టికెట్ సాధించుకున్న విషయం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. అలాగే టిడ్కో గృహాలతో పాటు, 20 శాతం కమీషన్లు దండుకుని మంత్రి పదవి కోసం నారా లోకేష్‌కి డబ్బు సూట్‌కేసు అందించిన విషయం కూడా ప్రజలకు తెలుసన్నారు. ఆ డబ్బు లోకేష్ తిరిగి ఇవ్వని కారణంగా 18 రోజులు ఆసుపత్రిలో ఉన్న విషయం ఎమ్మెల్యే నిమ్మల మర్చిపోయారా? అని ప్రశ్నించారు. స్థానిక సంస్థలకు చెందిన టీడీపీ ప్రజాప్రతినిధులపైనా, ఓ దళిత యువకుడిపైనా చేయి చేసుకున్న విషయం నిజం కాదా? అని ప్రశ్నించారు. అవినీతి చేసి సంపాదించిన డబ్బుతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రామానాయుడు అవినీతిని బహిరంగంగా నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ చేసినా ముందుకు రాలేదని మండిపడ్డారు.

నేడు శ్రీ నేరేళ్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ

పాలకొల్లు అర్బన్: మండలంలోని వరిధనంలో నిర్మించిన శ్రీ నేరేళమ్మ వారి నూతన ఆలయ విగ్రహ, యంత్ర, శిఖర పునః ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక హోమాలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ కొత్తలంక వీర వెంకట సత్యనారాయణ శర్మ బ్రహ్మత్వంలో గ్రామ పెద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం 9.23 ని.లకు శిఖర ప్రతిష్ఠా మహోత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

నేడు ముత్యాలపల్లిలో ప్రజాశీర్వాద ప్రచారం

మొగల్తూరు: మండలంలోని ముత్యాలపల్లిలో సోమవారం ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర కర్రి ఏసుబాబు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. గ్రామంలోని బండి ముత్యాలమ్మ ఆలయం నుంచి ప్రారంభమయ్యే ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సంక్షేమ పాలన సీఎం జగన్‌కే సాధ్యం



8వ వార్డులో టిఫిన్ సెంటర్ నడుపుకుంటున్న మహిళను ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం సీఎం జగన్‌కే సాధ్యమని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) చెప్పారు. పట్టణంలోని 8వ వార్డులో ఆదివారం గుడాల గోపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడాల గోపి విలేకరులతో మాట్లాడుతూ గడప గడపనా సీఎం జగన్ అందించిన సంక్షేమ ఫలాలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. రాబోయే కాలంలో సీఎం జగన్ మరిన్ని సంక్షేమ పథకాలు అందించే విధంగా మేనిఫెస్టో రూపొందిస్తున్నారని ఓటర్లకు చెప్పారు. ప్రజల కోసం సీఎం జగన్ 130 సార్లు బటన్ నొక్కారని, ఆయన కోసం రెండు సార్లు బటన్ నొక్కి ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయన వెంట పార్టీ పట్టణ అధ్యక్షుడు చందక సత్తిబాబు, యడ్ల తాతాజీ, అడబాల వెంకటరమణ, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, వార్డు ఇన్‌చార్జ్ దొమ్మేటి వెంకట్రావు, శంకరావు శ్రీనివాసు, జోగాడ ఉమామహేశ్వరరావు, యంధం ధనలక్ష్మి, యంధం శ్రీనివాస్, రౌతు అచ్యుతరావు, గంగిరెడ్ల హైమావతి, బాబ్జి, బాలి మోహనరావు పాల్గొన్నారు.



మహిళను ఓటు అభ్యర్థిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

మన భవిష్యత్ కోసం మళ్లీ జగన్‌ను ఎన్నుకోవాలి

నరసాపురం: మన అభివృద్ధి, సంక్షేమం, పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని నరసాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రజలను కోరారు. ఆదివారం ముదునూరి పట్టణంలోని 25వ వార్డు వీవర్స్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగిన ముదునూరి ఐదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రతి కుటుంబానికీ నవరత్నాల పథకంలో భాగంగా కలిగిన లబ్ధిని తెలియజేశారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాలు సుఖ సంతోషాలతో ఉన్నాయన్నారు. కుటుంబంలో మంచి జరిగితేనే ఓటు వేయమని తమ నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెబుతున్నారని అన్నారు. నరసాపురం నియోజకవర్గంలో రాష్ట్రంలోనే ఎక్కువ మొత్తంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని ముదునూరి వివరించారు. రూ.430 కోట్లతో ఆక్వా యూనివర్సిటీ ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. వశిష్ట వంతెన టెండర్ దశలో ఉందన్నారు. బియ్యపుతిప్ప ఫిషింగ్‌హార్బర్ పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. రూ.5 కోట్లతో బస్టాండ్ అభివృద్ధి, రూ 13 కోట్లతో 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మించామన్నారు. కాళీపట్నం జమిందారీ భూములు, దర్బరేవు కంపెనీ భూముల సమస్య పరిష్కరించి రైతులకు మేలు చేశామన్నారు. పేరుపాలెం బీచ్‌ను టూరిస్ట్ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. జగన్ ముఖ్యమంత్రి కాకూడదని, పేదలకు మంచి జరగకూడదనే లక్ష్యంతో టీడీపీ, జనసేన, బీజేపీలు జతకట్టి వస్తున్నాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమించిన తనకు ఎమ్మెల్యేగా మళ్లీ అవకాశం ఇవ్వాలని కోరారు. ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ మావూరి సత్యనారాయణ, స్థానిక కౌన్సిలర్ యర్రా ఉమాశ్రీనివాస్, అర్బన్ బ్యాంకు చైర్మన్ ద్వారా హేమకుమార్, జిల్లెళ్ల దిలీప్, సిర్రా కాంతమ్మ, కావలి నాని, ద్వారా ప్రసాద్, కేసరి గంగరాజు, గోరు సత్తిబాబు, నాయకులు పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు భూసరపు జయ, కడలి పెద్దిరాజు, వార్డు నాయకులు వంగలపూడి జక్కరయ్య, కోటిపల్లి దొరయ్య పాల్గొన్నారు.



25వ వార్డు వీవర్స్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



25వ వార్డులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రణాళిక

దశలవారీగా రోడ్ల నిర్మాణం

నరసాపురం: పట్టణంలో పలువార్డుల్లో అప్రోచ్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. వివిధ సందర్భాల్లో ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు జరిపిన వార్డు పర్యటనల్లో ఎకడెక్కడ అంతర్గత రహదారులు నిర్మించాలనే అంశంపై దృష్టి పెట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. దీంతో మున్సిపల్ అధికారులు అప్రోచ్ రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో గత పాలకవర్గాలు అంతర్గత రోడ్లు నిర్మాణం విషయంలో తీవ్ర నిర్లక్ష్యం చూపాయి. ప్రధాన రహదారులు తప్పిస్తే, కాలనీల్లో అప్రోచ్ రోడ్లను నిర్మించడంలేదు. ఫలితంగా స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆఖరుకు భారీగా నిధులు వచ్చిపడ్డ 2014 పుష్కరాల సమయంలో కూడా వార్డుల్లో ప్రజలు మొరపెట్టుకున్నా గత పురపాలకులు పట్టించుకోలేదు. అప్రోచ్‌రోడ్లు వేయడానికి ప్రయత్నమే చేయలేదు.



31వ వార్డు చినమామిడిపల్లిలో ఓఎన్జీసీ కాలనీలో టీడీపీ హయాంలో సగం పూర్తి చేసి వదిలేసిన అప్రోచ్ రోడ్డు

ఎన్నో ఇబ్బందులు

పట్టణంలో చినమామిడిపల్లిలో ఓఎన్జీసీ కాలనీలో పూర్తిస్థాయిలో రోడ్లు నిర్మించారు. కానీ కాలనీనుంచి ప్రధాన రోడ్డుకు చేరు కోవడానికి అప్రోచ్‌రోడ్లు లేవు. దీంతో మట్టి దిబ్బలను దాటుకుంటూనే వెళ్లాల్సిన పరిస్థితి. ఎన్టీఆర్ కాలనీ, నందమూరు కాలనీ, వైఎస్సార్ నగర్, స్టేషన్ పేట, గ్రేస్‌నగర్, పొన్నపల్లి ప్రాంతాల్లో ఇదేతరహా ఇబ్బందులు అధికంగాఉన్నాయి. దళితులు, పేదలు ఎక్కువగాఉండే 27,28 వార్డుల్లోనూ మున్సిపాలిటీ మురికివాడలుగా గుర్తించిన అరుంధతిపేట, మాధవాయిపాలెం ప్రాంతాల్లోకూడా ఇదే పరిస్థితి. దీంతో ఆయా ప్రాంతాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతా ల్లో రోడ్ల నిర్మాణాలు పూర్తి చేశారు. మిగిలిన వార్డుల్లో గుర్తించిన ప్రాంతాల్లో అప్రోచ్ రోడ్ల నిర్మించనున్నారు.

మున్సిపాలిటీలో రోడ్ల సమాచారం

సీసీ రోడ్లు	31.52 కిలోమీటర్లు
బీటీ రోడ్లు	15.65 కిలోమీటర్లు
కంకర రోడ్లు	7 కిలోమీటర్లు
కచ్చా రోడ్లు	2 కిలోమీటర్లు

అప్రోచ్ రోడ్లు పూర్తి చేస్తాం



వార్డుల్లో చాలాప్రాంతాల్లో అప్రోచ్ రోడ్లు లేకపోవడంతో ముఖ్యంగా వర్షాకాలంలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో నిర్మించాల్సిన అప్రోచ్ రోడ్లు పూర్తిస్థాయిలో అయితే 5 కిలో మీటర్లు వరకూ ఉంటాయని గుర్తించాం. దశలవారీగా అప్రోచ్ రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని నిర్ణయించాం. అవసరమైతే జనరల్ ఫండ్స్ ఖర్చు చేసి నిర్మిస్తాం.

– బర్రి శ్రీవెంకటరమణ
మునిసిపల్ చైర్‌పర్సన్